
వాహినీ వారి
మల్లీశ్వరి
నిర్మాత · దర్శకుడు
బి.యన్.రెడ్డి

స్క్రీన్ ప్లే	... : ...	బి. యన్. రెడ్డి
రచన	... : ...	దేవులపల్లి కృష్ణశాస్త్రి
సంగీత దర్శకులు	... :	యస్. రాజేశ్వరరావు, అద్దేపల్లి రామరావు
కళాదర్శకులు	... : ...	ఎ. కె. శేఖర్
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ	: ...	ఆది. యం. ఇరానీ
డైరెక్టర్ ఆఫ్ ఆడియోగ్రఫీ	: ...	ఏ. కృష్ణన్
నృత్య దర్శకుడు	... : ...	పసుమర్తి కృష్ణమూర్తి
కెమెరా	... : ...	బి. యన్. కె. రెడ్డి
రికార్డింగ్	... : ...	ఏ. వి. కోటీశ్వరరావు
సహకార దర్శకుడు	... : ...	సి. నాగేశ్వర రావు
మేకప్	... : ...	హరిబాబు, పీతాంబరం
ప్రాసెసింగ్	... : ...	యన్. సి. సెన్‌గుప్త
ఎడిటింగ్	... : ...	హెచ్. ఆర్. నారాయణ, వాసు
సెట్టింగులు	... : ...	గోవిందస్వామి, కుప్పుస్వామి
మోల్డింగ్	:	పకీర్‌స్వామి, గోపాల్, తనికాచలం, వేలుస్వామి
బ్యాగ్రౌండ్; పెయింటింగ్స్	: ...	ముత్తు, మూర్తి
దుస్తులు	... : ...	యం. జి. నాయుడు
ఆభరణాలు	... : ...	కె. జయరాం
ఆర్టు అసిస్టెంట్సు	... : ...	తోట
కెమెరా ,,	... : ...	యస్. రాజామణి, యం. కె. రాజు
సౌండు ,,	... : ...	టి. యస్. కృష్ణన్, వి. పార్థసారథి
ప్రాసెసింగ్	:	ఎ. త్యాగరాజన్, యస్. వి. వెంకట్రామన్, యస్. రంగనాథన్
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్	: ...	వేణునాథ్, సి. నాగేశ్వర రావు

నిర్మాణం : వాహినీ స్టూడియోస్

Recorded on WESTREX Sound System

వాహినీవారి

మల్లీశ్వరి

కథా సంగ్రహము

కళాప్రియులూ, కరుణాసముద్రులూ అయిన శ్రీ కృష్ణదేవరాయలు దక్షిణాపథం యావత్తూ ధర్మప్రభువులై చల్లగా పరిపాలించే ఆ బంగారు కాలంలో 'వీరాపురం' అనే గ్రామం ఉండేది. ఆ గ్రామానికంతా భాగ్యశాలి 'నారప్ప' అనే పద్మసాలీ. నారప్పభార్య నాగమ్మ. ఈ దంపతులకు 'మల్లమ్మ' ఒక్కర్తే సంతానం.

వీరాపురంలోనే నారప్ప చెల్లెలు గోవిందమ్మ అన్నగారి అండ చూసుకుని, కలిమి లేకపోయినా గౌరవానికి లోపంరాకుండా, కొడుకు నాగరాజుతో కాలక్షేపం చేస్తూంది.

మేనత్త మేనమామ బిడ్డలైన నాగరాజు, మల్లమ్మ ఒకరినొకరు వదలకుండా ఒకేప్రాణంగా ఉండేవారు. ఊరివెలుపల కోవెలలో ఎప్పుడూ ఆడుకునేవారు. మల్లి తెచ్చిన మట్టితో రాజా చక్కని బొమ్మలు చేసేవాడు. ఈడూ జోడూ అయిన ఈ బిడ్డల ఆటపాటలు చూసి దేవళపు పూజారీ, కోవెల బావిదగ్గర చేరిన అమ్మలక్కలూ ఎంతో ముచ్చటపడేవారు. చిలుకా గోరువంకల్లాగా మురిపాలలో మునిగి పోయిన చిన్నారిబిడ్డలు పెరిగి యువతీయువకులౌతారు. చిన్ననాటి వలపు ముదిరి చిక్కని అనురాగమౌతుంది. తన కళ్ళఎదుటనే వికసించిన ఈ అందాలపూలజంట ఆలుమగలు కావాలని ఆలయపు పూజారి ఆశీర్వదించేవాడు. ఊరివారంతా మల్లీ, రాజుల వివాహం ఎప్పుడా అంటూ ఎదురుచూసేవారు. మేనకోడలు కోడలైనట్లే గోవిందమ్మ ఉవ్విళ్ళూరేది. ఇంక నారప్పకు ఇంతకన్న కావలసినదేముంది?

మల్లమ్మ తల్లికి మాత్రం గోవిందమ్మ కొడుక్కి తనపిల్లను ఇవ్వడం ఎంతమాత్రమూ కిట్టదు. ఆమె చూపంతా విజయనగరంమీద ఉంది. ఆమె అన్నగారు హనుమంతప్పకు విజయనగరంలో బట్టలవ్యాపారం.

పెట్టుపోతలకూ మురిసిపోయే నాగమ్మ
పుట్టింటివారి సిరిసంపదలకూ, వీరాపురంలో కాపురం తన దర్పానికి
అహంకారానికి పట్టపగ్గాలు లేవు. ఊరివారినీ చులకన
ఎంతమాత్రం తగదూ అని మిడిసిపడుతూ భర్తనూ, పుట్టుదరిద్రుడైన
చేసేది. మల్లమ్మ పెళ్ళివిషయంలో భర్తతో వివాదపడి మాట్లాడుతుంది. ఈ
నాగరాజుకు ససేమిరా పిల్లనివ్వనని కఠినంగా అడుగంటిపోయాయని అవమానం
మాటలు గోవిందమ్మ విని తన ఆశలు మధురస్వప్నాలలో మునిగిపోయిన
వల్ల ఎంతో క్షోభపడుతుంది.
మల్లీ, రాజాలకు ఈ విషయము ఏమీ తెలియదు. తిరునాళ్ళకుపోయి

ఒకనాడు పరిసరగ్రామంలో జరుగుతూన్న పెదగాలివాన ముంచు
నాగరాజూ, మల్లీ తిరిగివస్తూంటే నడిదారిలో దానిలో తలదాచు
కొనివస్తుంది. త్రోవలో శిథిలమైన సత్రం కనపడితే ప్రొద్దుపోవడానికి
కుంటారు. వాన వెలిసేలోగా బావకూ, తనకూ ఇంతలో ఎవరో
మల్లి పదం పాడుతూ ఉల్లాసంగా నృత్యంచేస్తుంది. వారిని చూడగానే
బాటసారులు సత్రంలో తలదాచుకునేందుకు వస్తారు.
మల్లి చివాలున నృత్యం ఆపేస్తుంది.

మల్లి నృత్యాన్ని ఆ బాటసారులు ఎంతో మెచ్చుకుంటారు;
తాము విజయనగరము వెడుతూ దారిలో గాలివాన రావడంవల్ల ఆ
సత్రంలో నిలవడానికి వచ్చినట్లు నాగరాజుకు తెలియచేస్తారు.
క్రమంగా ఆ బాటసారులకూ, మల్లీరాజాలకూ చనవు ఏర్పడుతుంది.
ఆ బాటసారులు సార్వభౌములయిన శ్రీ కృష్ణదేవరాయలూ, వారి
ఆస్థానకవీశ్వరులూ అన్న సంగతి అమాయికులైన ఆ పల్లీయులకు
తెలియదు. రసికశేఖరులైన రాయలవారు మల్లినృత్యం మెచ్చుకుని
రతనాలహారం పారితోషికమిస్తారు. రాయలవారి సమక్షంలో నే మాట్లాడు
తున్నట్లు తెలియక, మల్లిని ఎగతాళిచేస్తూ ఇక్కడ 'మల్లీశ్వరి అనే
పిల్ల ఉందని మన రాయలవారితో మనవిచేయించి మహారాణీవారి
ఇష్టసఖి కావడానికి రాణివాసపు పల్లకిపంపే ఏర్పాటుచేయించండి'
అని నాగరాజు బాటసారులతో అంటాడు. ఇంతలో వాన వెలుస్తుంది.
ఎవరిదారిని వారు వెడతారు.

ఉల్లాసంగా తిరునాళ్ళకుపోయి తిరిగి వచ్చినకొడుకుతో గోవిం
దమ్మ, నాగమ్మ పోటుమాటలు చెపుతుంది. తమ పేదరికాన్ని తల

పోసుకొని దుఃఖిస్తుంది. తల్లిదుఃఖానికి తల్లడిల్లిపోయి, నాగరాజు ఆ ఊరిలో ఎవ్వరికీలేని ఐశ్వర్యం తెస్తానని తల్లిపాదాలదగ్గిర ప్రమాణం చేసి, వీరాపురం విడిచి వెళ్ళిపోతాడు.

రాజా ఎడబాటువల్ల మల్లికి దినమొక్క యుగంగా గడుస్తుంది. దేవళంలో దిగులుగా కూర్చున్న మల్లితో ఒకనాడు పూజారి నాగరాజు గొప్పశిల్పిగా పేరుపొందినట్లూ, త్వరలో తిరిగి వస్తున్నట్లూ శుభవార్త తెలియపరుస్తాడు. పట్టరాని ఆనందంతో పక్షిలాగా ఎగిరిపోతూ మల్లి ఇంటికి వస్తుంది. ఇంటిముందు గ్రామమంతా మూగిఉంటుంది. గుర్రాలూ, సర్దారులూ, దాసీజనం, రాణివాసపు పల్లకీ వాకిట్లో ఉంటాయి. తర్వాత తనకోసమే ఆ రాణివాసప్పల్లకీ వచ్చిందని విని, మల్లి నిర్ఘాంతపోయి, పట్టరాని దుఃఖంలో మునిగిపోతుంది. రాయలవారి ఆనతి దాటలేక మేళతాళాలతో మల్లమ్మను రాణివాసానికి పంపిస్తూ, తండ్రీ, మేనత్తా, పూజారీ దుఃఖిస్తారు. నాగమ్మ ఆనందం అంతా ఇంతా కాదు.

రాజా సిరిసంపదలతో వీరాపురం వస్తాడు. మల్లి రాణివాసం పోయిందని తల్లి చెప్పగానే ఒక్కసారి తలమీద పిడుగుపడినట్లవుతుంది. నిస్పృహతో తల్లినీ, వీరాపురాన్నీ వదలి, మతిచెడి, తిరిగి తిరిగి, విజయనగరప్రాంతాన కొండలోయల్లో చేతికందిన రాతిమీద మల్లి బొమ్మలు చెక్కుతూ ఉంటాడు.

రాయలవారి అంతఃపురంలో మల్లమ్మ పంజరంలో చిలకలాగ కుమిలిపోతుంటుంది. జీవితమంతా నాగరాజుతో నిండిపోయిన మల్లికి మహారాజవైభవం మరింత వేదన కలిగిస్తుంది.

రాచనగరులో నిర్మిస్తూన్న నర్తనశాల చూడడానికి ఒకనాడు మహారాణీ ఇష్టసఖులందరూ బయలుదేరుతారు. నర్తనశాలలో మల్లీశ్వరి పోలికలున్న శిలామూర్తులను చూసి అంతఃపురస్త్రీలు ఆశ్చర్యపడతారు. నర్తనశాలదగ్గర పరధ్యానంగా తిరుగుతూన్న మల్లీశ్వరి రాళ్ళు చెక్కుతున్న నాగరాజును హఠాత్తుగా గుర్తిస్తుంది. మల్లీ, రాజా ఆప్యాయంగా పలుకరించుకోబోతారు. అంతలో మల్లీశ్వరి చెలికత్తె జలజ రివ్వున వచ్చి తనదేవిని అక్కడనుండి తీసుకునిపోతుంది. ఆ రోజుల్లో రాణివాసపు కట్టుబాట్లు భయంకరంగా ఉండేవి. మహారాణి అనుజ్ఞ లేకుండా

అంతఃపుర స్త్రీలు మగపురుగువైపు చూడగూడదు, పలుకరించగూడదు. ఈ నియమము అతిక్రమించిన అభాగ్యులకు ఉరిశిక్ష విధించేవారు.

మల్లీశ్వరి జలజతో తన చిన్ననాటికథ చెపుతుంది. జలజ జాలిపడి, ఒకనాటిరాత్రి తుంగభద్రాతీరాన, మల్లీశ్వరీ నాగరాజూ కలుసుకు నేటట్లు ఏర్పాటు చేస్తుంది. ఎన్నాళ్ళకో కలుసుకున్న రాజా, మల్లీ ఆనందంలో మునిగిపోతారు. మరునాటిరాత్రి బుక్కరాయల బురుజువద్ద ఇద్దరూ కలుసుకుని పారిపోవడానికి నిశ్చయించుకుంటారు.

రాచనగరునుండి పారిపోవలసిన సమయాన్నే సరిగ్గా నందన వనంలో రాయలవారి సమక్షంలో ఉషాపరిణయం ప్రదర్శించవలెననిన్నీ దానిలో మల్లీశ్వరి అభినయించవలెననిన్నీ తలవనితలంపుగా మహారాణి ఆదేశిస్తుంది.

నియమితకాలానికి సంకేతస్థలానికి మల్లి రాలేకపోవడంవల్ల నాగరాజు అలజడిపడి కోటగోడ ఎక్కి రాచనగరులో దూకుతాడు.

రంగస్థలంమీద నృత్యంచేస్తూన్న మల్లీశ్వరి, రాజభటులు నాగ రాజును తరమడంచూసి 'బావా' అని ఒక్క కేకవేసి, రివ్వున నాగరాజువద్దకు పరుగెత్తుకుని వస్తుంది. రాజానూ, మల్లినీ రాజభటులు బంధించి కోటలోని చెరసాలలో పెడతారు.

మరునాడు వారి నేరాన్ని రాయలవారు స్వయంగా విచారిస్తారు. నాడు సత్రంలో చూచిన బాటసారి రాయలవారేయని మల్లీ, రాజా తెలుసుకుని చకితులౌతారు. చక్రవర్తిముందు సాగిలపడతారు.

కళాప్రియులూ, కరుణాసముద్రులూ అయిన రాయలవారు వారి నిద్దరినీ క్షమిస్తారు. వీరాపురం కోవెలలో మల్లీ, నాగరాజుల వివాహం జరుగుతుంది.



1. మల్లి :

ఊయాలా! జంపాలా! ఊయాలా! జంపాలా!

రావిచెట్టూమీద ఊయాలా! రంగూరంగుల తూగుటూయాలా! ॥ఊ॥

రాజా :

రావిచెట్టూమీద ఓపిల్లా! రాగాలు తీసేవు ఓపిల్లా!

కూన, రాగాలు తీసేవు ఓపిల్లా!

కొమ్మిరిగి జారేవు రెమ్మిరిగి రాలేవు! అమ్మాయి ఊగేను ఊయాలా! ॥ఊ॥

మల్లి :

పొన్నాచెట్టూకింద ఓబావా! బొమ్మాలు చేసేవు నాబావా!

మట్టి, బొమ్మలుచేసేవు నాబావా!

కొమ్మిరిగి రెమ్మిరిగి, జారినా రాలినా,

అమ్మాయి నీమీద దూకేను - అబ్బాయి నీపళ్ళు రాలేను - ॥ఊ॥

2. మల్లి :

ఓబావా! నాబావా! ఓరాజా! నారాజా!

రావిచెట్టూ తిన్నేచుట్టూ రాతిబొమ్మలు చెక్కాలోయ్!

నా-రాజాబొమ్మలు చెక్కాలీ -

మంచీబొమ్మలు చెక్కాలోయ్ నీ మల్లీబొమ్మలు చెక్కాలీ -

రాజా :

ఓపిల్లా! నాపిల్లా! ఓమల్లీ! నామల్లీ!

రావిచెట్టూ తిన్నేచుట్టూ రాతిబొమ్మలు చెక్కేనే

మంచిబొమ్మలు చెక్కేను,

నా-మల్లీబొమ్మలు చెక్కేనే - పిల్లీబొమ్మలు చెక్కేను -

మల్లి :

ఓబావా! నాబావా! ఓరాజా! నారాజా!

రాతిబొమ్మలు చేసేననీ, కోతిబొమ్మలు చేసేవా -

- కొంగాబొమ్మలు చేసేవా -

వేపాచెట్టూ బోదీచుట్టూ వెర్రిబావను కట్టేరోయ్!

- పేపాబెత్తం పట్టేరోయ్! - వీపూ పగలా కొట్టేరు....

3. మల్లి :

కోతీబావకు పెళ్ళంట! కోవెల తోట విడిదంట!
మల్లీ మాలతి వస్తారా! మాలికలల్లీ తెస్తారా!
బంతీజాజీ చేమంతీ బంతులుకట్టీ తెస్తారా!
పెళ్లికి మీరు వస్తారా! పేరంటానికి వస్తారా! ॥కోతీ॥
పందిరివేస్తాము, ముందర ముగ్గులు పెడతాము!
పందిరికింద పెళ్లివారికి విందులు చేస్తాము - మంచీ
విందులు చేస్తాము. బాకా, బాజా, డోలూ, సన్నాయ్
మేళా లెడతాము, తప్పెట తాళా లెడతాము - ॥కోతీ॥
అందాల మా బావగారికి గందాలు పూసి,
గారాల మా బావమెడలో హారాలు వేసి,
కుల్లా యెడతాము, కుచ్చుల తురాయి పెడతాము,
హారాలేసి, గందం పూసి, కుల్లాయెట్టి, తురాయి పెడతాము,
కుచ్చుల తురాయి పెడతాము!
—పల్లకి నెక్కి కోతీబావ పళ్లికిలిస్తాడు -
మా కోతీ బావా పళ్లికిలిస్తాడు! ॥కోతీ॥

4. మల్లి, రాజా :

పరుగులు తీయాలీ - గిత్తలు ఉరకలు వేయాలీ -
పరుగులు తీయాలీ - గిత్తలు ఉరకలు వేయాలీ

మల్లి :

బిరబిర చరచర పరుగున పరుగున
ఊరు చేరాలీ, మన - ఊరు చేరాలీ -
హొరుగాలీ కారు మబ్బులు మునిరేలోగా - మూగేలోగా,
ఊరు చేరాలీ మన ॥ఊరు॥
ఘల ఘల ఘల ఘల కొమ్ముల గజ్జెలు
ఘణ ఘణ ఘణ ఘణ - మెళ్లో గంటలు

మల్లి, రాజా :

వాగులు దాటీ వంకలు దాటీ, ఊరు చేరాలీ మన ॥ఊరు॥

రాజా :

అవిగో! అవిగో!
నల్లని మబ్బులు గుంపులు గుంపులు!
తెల్లని కొంగలు బారులు బారులు! అవిగో! అవిగో!

మల్లి :

పచ్చని తోటల విచ్చిన పూవులు
ఊగే గాలుల తూగే తీగెలు ॥ అవిగో ! ॥
కొమ్మల మోగే కోయిల జంటలు
జుమ్మని మూగే తుమ్మెద గుంపులు ॥ అవిగో ! ॥

మల్లి, రాజా :

పరుగులు తీయాలీ, గిత్తలు ఉరకలు వేయాలీ....

5. మల్లి :

పిలిచిన బిగువటరా ! ఔరౌర !
చెలువలు తామే వలచి వచ్చిన ॥పిలిచిన॥
భళిరా ! రాజా !
ఈ నయగారము ఈ ఒయ్యారము-
ఈ నవయౌవన మానగ నినునే ॥పిలిచిన॥
గాలుల తేలెను గాటపు మమతలు,
నీలపు మబ్బుల నీడలు కదలెను,
అందెల రవళుల సందడి మరిమరి
అందగాడ ! యిటు తొందర చేయగ ॥పిలిచిన॥

6. పండితుడు :

భళిరా ! ఎన్నడు జారె నీ భువికి ! రంభా రాగిణీరత్నమే
ఖలయో ! నిర్జర వల్లభ ప్రియవధూ కంఠస్రవద్దామమో !
మలయాశాగత మారుతోల్లలిత సంపావీచికా డోలికా
చలదుత్ఫుల్లజలేజమాలికయొ ! చంచచ్చంచలాతన్వియో !

7. పల్లెపడుచులు :

నోమీనమన్నాల నోమన్నలాలో చందామామా ! చందామామా !
మల్లెపూల సోనపైన, మబ్బూల దోనెపైన
చల్లంగ రావోయ్ ! మెల్లంగ రావోయ్ ! చందామామా ! చందామామా !

మల్లి :

కొండదాటి రావోయి చందమామా ! కోనదాటి రావోయి చందమామా !
దొంగలాగ దాగేవు చందమామా ! తొంగి తొంగి చూసేవు చందమామా !
రాజిల్లె రావోయి చందమామా !
మెల్లంగ రావోయి చందమామా ! చల్లంగ రావోయి చందమామా !

8. మల్లి :

ఆకాశవీథిలో హాయిగా ఎగిరేవు
దేశదేశాలన్ని తిరిగి చూసేవు
ఏడతానున్నాడొ బావ జాడతెలిసిన పోయిరావా!
అందాల ఓ మేఘమాలా! చందాల ఓ మేఘమాలా!

రాజా :

గగనసీమలతేలు ఓ మేఘమాలా!
మా ఊరుగుడిపైని మనలివస్తున్నావా!
మల్లిమాటేదైన నాతో, మనసు చల్లగ చెప్పిపోవా!
నీలాల ఓ మేఘమాలా! రాగాల ఓ మేఘమాలా!

మల్లి :

మమత లెరిగిన మేఘమాలా!-నా మనసు బావకు చెప్పిరావా!
ఎన్నాళ్లు నాకళ్లు దిగులుతో రేపగలు
ఎదురుతెన్నులు చూచెనే-బావకై, చెదరి కాయలు కాచెనే
అందాల ఓ మేఘమాలా! చందాల ఓ మేఘమాలా!

రాజా :

మనసు తెలిసిన మేఘమాలా! మరవలేనని చెప్పలేవా-
మల్లితో, మరవలేనని చెప్పలేవా -
కళ్లు తెరిచినగాని కళ్లు మూసినగాని
మల్లిరూపే నిలిచెనే-నాచెంత, మల్లిమాటే పిలిచెనే!

మల్లి :

జాలిగుండెల మేఘమాలా - నా, బావలేనిది బ్రతుకజాలా!
కురియు నాకన్నీరు గుండెలో దాచుకుని
వానజల్లుగ కురిసిపోవా!-కన్నీరు, ఆనవాలుగ బావమ్రోల!

9. ముత్తైదువులు :

పోయి రావే తల్లి! పోయిరావమ్మ!
మా యింట వెలసిన మహలక్ష్మివమ్మ!
మమ్ము కన్నతల్లి! మా కల్పవల్లి!
ఎన్ని నోములునోచి నిన్ను కన్నామమ్మా!
రాణివాసము నిన్ను - రమ్మని పిలిచె!
ముత్యాలపల్లకి - ముంగిట నిలిచె! ॥పోయి॥

మా యింటి దీపమా! మా కంటివెలుగ!
హాయి నీకౌనమ్మ! అపరంజి కొమ్మ!
కడుపు చల్లగ నిన్ను - కనిపెంచినామే -
శుభము లౌనే తల్లి - సుగుణాలవల్లి! ॥పోయి॥
సౌభాగ్యరాశివే - మా భాగ్యలక్ష్మి!
కులదేవతలు నిన్ను - కూర్మిచూచేరే!
నీతోడు నీడలై - నిలిచి కాచెరె!
కన్నీరు వలదమ్మ! కలత వలదమ్మ
నీకోర్కె లీడేర్చి నిన్ను బ్రోచేరె! ॥పోయి॥
సౌభాగ్యరాశివే - మా భాగ్యలక్ష్మి!
పాతచుట్టాలమే బంగారు తల్లి!
మనసార పెంచిన మమకారమమ్మ!
మనసులో మమ్మెపుడు - మరిచిపోకమ్మ!
సెలవమ్మ, ఎపుడైన తలచుకొవమ్మ ॥పోయి॥
సౌభాగ్యరాశివే! మా భాగ్యలక్ష్మి!

10. వైతాళికులు :

జయా జయా జయ శుభాశయా
జయవిజయ శ్రీనగరరమాప్రియ జయా జయా జయ శుభాశయా ॥జయా॥
జయశ్రీ కృష్ణధరావరహృదయా జయా జయా జయ శ్రితాశ్రయా ॥జయా॥
జయశ్రీ పంపావల్లభదుర్లభ దయోదయా జయ జయా జయా ॥జయా॥
జయ జయ జయ జయ - జయ జయ జయ జయ.
జయకర్ణాట మహేంద్రజనాశ్రయ కృపామయా
జయశ్రీ తిరుమలదేవీ జయ జయ కళాలయా ॥జయా॥

11. గోపికలు :

ఎవరే పిలిచే రల్లన మెల్లన పిల్లనగ్రోవిని ప్రియా ప్రియా!
పొదలో కదలే వెదురుగోలలే గాలి ఈలలే ప్రియా ప్రియా!
ఎవరే పరచే రిసుక బయళుల మల్లెల శయ్యల ప్రియా ప్రియా!
కరగే వెన్నెల పాలతరగలో మరిగే నురుగులె ప్రియా ప్రియా!
ఎవరే చెవిలో కొసరికొసరి యిటు గునగున మందురె ప్రియా ప్రియా!
చెదరేనిదురయమున హృదయమున బెదరే ఊర్పులె ప్రియా ప్రియా!

12. గోపికలు :

నందయశోదానందనునకు నవమదనదేవునకు—గొబ్బిళ్లో-గొబ్బిళ్లో -
కుందవకుళమందారహారికీ-అందగానికీ—గొబ్బిళ్లో-గొబ్బిళ్లో -
గోపాలా! గోకుల మావిలోలా, రమావిలోలా
కుందకుసుమవకుళహార! నందకుమారా!
ఆనందవిహారా! గోబృందవిహారా! గోవింద! కుమారా!

13. మల్లి :

ఎవరు ఏమని విందురు ఎవ్వరేమని కందురు
ఈ జాలిగాథ! ఈ విషాదగాథ!
నెలరాజా! వెన్నెలరాజా! వినవా ఈగాథ! ॥నెల॥
ఏనాడో ఏకమై కలసిపోయిన జంట
ఏ క్రూరదైవమో ఎడబాటుచేసెనే!
ఊరుగుడిలో రావికావల నాటివలపుల మాటలన్నీ
నేలపాలైపోయెనే గాలిమేడలు కూలెనే! ॥నెల॥
ఆరావి-ఆబావి-ఆ స్వామి సాక్షిగా
ఆనాటిబాసలు అన్నికలలాయెనే!
విడిచివచ్చేవేళ సెలవని అడుగనైనా అడుగలేదని
ఎంతగా నిందించెనో! ఏమనుచు దుఃఖించెనో!
పొగిలి గుండెలు పగిలెనే తుదకు బాధలు మిగెలెనే ॥నెల॥

14. రాజా :

ఔనా నిజమేనా!
మరతునన్న మరవలేని మమతలన్ని కలలేనా!
రాణివాసమేగేవా! బావమాట మరచేవా ॥ఔనా॥
మనసులోన మరులుగొలిపి కడకుమాయ మాయేనా!
ప్రాణమున్న మల్లిపోయి, రాతిబొమ్మ మిగిలేనా ॥ఔనా॥

మల్లి :

ఔనా! కలలేనా!
నాటికథలు వ్యథలేనా, నీటిపైని అలలేనా!
బావనాకు కరవేనా, బ్రతుకు ఇంక బరువేనా! ॥ఔనా॥
పగలులేని రేయివోలె, పలుకలేని రాయివోలె
బరువు బ్రతుకు మిగిలేనా, వలపులన్ని కలలేనా! ॥ఔనా॥

15. జలజ :

జుమ్ జుమ్ జుమ్ జుమ్, జుమ్ జుమ్ జుమ్
తుమ్మెదా! తుమ్మెదా! తుమ్మెదా! తుమ్మెదా!
దిగులెందుకు తుమ్మెదా! వగపెందుకు తుమ్మెదా ॥జుమ్‌జుమ్॥

వన్నెల వన్నెల పువ్వులు, కన్ను విప్పి చూచెనోయ్
చిన్ననాటి వలపు మరల, చివురులెత్తి పూచెనోయ్ ॥జుమ్‌జుమ్॥

పొదపొదలో నీకోసము, పొంచి పొంచి చూచెనోయ్!
పువుపువులో తేనెలూరి, పొంగి పొంగి పారలెనోయ్! ॥జుమ్‌జుమ్॥

16. మల్లి :

మనసున మల్లెల మాలలూగెనే, కన్నుల వెన్నెల డోలలూగెనే
ఎంతహాయి ఈరేయి నిండెనో, ఎన్నినాళ్లకీ బ్రతుకుపండెనో!
కొమ్మల గువ్వలు గుసగుసమనినా, రెమ్మలగాలులు ఉసురుసురనినా,
అలలు కొలనులో గలగలమనినా, దవ్వులవేణువు నవ్వడివినినా,
నీవు వచ్చేవని నీపిలుపే విని, కన్నులనీరిడి కలయచూచితిని;
గడియయేని యిక విడిచి పోకుమా, ఎగసిన హృదయము పగులనీకుమా
ఎన్నినాళ్లకీ బ్రతుకు పండెనో, ఎంతహాయి ఈరేయి నిండెనో....

17. మల్లి :

ఎందుకే నీకింత తొందర!
ఇన్నాళ్ల చెరసాల ఈరేయి తీరునే! ॥ఎందుకే॥

ఓ చిలుక! నా చిలుక! ఓ రామచిలుక!
ఒయ్యారి చిలుక! నా గారాల మొలక! ॥ఎందుకే॥

బాధలన్నీ పాతగాథలై పోవునే!
వంతలన్నీ వెలుగుపుంతలో మాయునే!
ఏలాగొ ఓలాగు ఈరేయి దాటెనా
ఈ పంజరపు బ్రతుకు ఇక నీకు తీరునే ॥ఎందుకే॥

ఆతోట ఆతోపు ఆకుపచ్చనిగూడు
ఆవంక గొరవంక అన్ని ఉన్నాయిలే!
చిరుగాలి తరగలా, చిన్నారి పడవలా,
పసరు రెక్కల పరచి పరువెత్తి పోదాము ॥ఎందుకే॥

18. నటీసూత్రధారులు :

శ్రీనతితో నరసీజనయనువలె
చెలువున దేవేరితో కొలువున
చెలువున దేవేరితో వెలయగ
చెలువున దేవేరితో....

రాజాధిరాజ, వీరప్రతాప, శ్రీకృష్ణరాయభూపా!
సకలాంధ్ర నిఖిల కర్ణాట విపుల సామ్రాజ్య రత్నదీపా!
సామంతమకుటమాణిక్యకిరణసందీప్త భవ్యచరణా!
సాహిత్య నృత్యసంగీత శిల్పసల్లాప సరసభవనా!
కళలకు నెలవగు మాదేవి - సెలవైన, పూని తలపైన,
కరుణింపగ, తిలకింపగ, కదుయింపుగ, నటియింపగ
కవి పండిత శ్రితకల్ప భూజ! నవభోజా!
సరసమధుర ముషా పరిణయమును
దేవర సన్నిధి, కారుణ్యశేవధి, చెలువున దేవేరితో, కొలువున
చెలువున దేవేరితో వెలయగా....

19. చిత్రలేఖ :

మగువా! నీజనకునకును
పగవాడు గదమ్మ కృష్ణుపౌత్రుడు! వానిన్
తగునా వలవగ, వానికి
అగునా ఈ యంతిపురమునం దడుగిడగా
అడుగిడిన నీప్రియుడు
డయ్యో! మనదలడా!!!

ఉష :

నాప్రాణేశ్వర నవమదనా! స్మేర సుందరానన ॥నాప్రాణేశ్వర॥
ఎన్నినాళ్లు నిన్ను కోరి వేచితి, మనసుల్లో వలపులు దాచుకుని ॥నాప్రాణేశ్వర॥

మంగళమ్.

పాత్రధారులు

•

భానుమతి ...... : మల్లమ్మ

యన్. టి. రామారావు : నాగరాజు

కుమారి . . : తిరుమలదేవి	శ్రీవత్స . . : రాయలవారు
ఋష్యేంద్రమణి : . నాగమ్మ	దొరస్వామి : . నాగప్ప
కమలాదేవి . : . జలజ	వంగర . : హనుమంతప్ప
వెంకుమాంబ : గోవిందమ్మ	వి. నాగేశ్వరరావు : పూజారి
దేవి మల్లిక : చిన్న మల్లి	మాస్టర్ వెంకటరమణ : చిన్నరాజా
సురభి కమలాబాయి : జనక్క	టి. వి. సుబ్బారావు : అధికారి
గంగారత్నం : రామక్క	యస్. రామచంద్రరావు : ఆస్థానకవి

సుబ్రహ్మణ్యం : వర్మాన ఉద్యోగి

మోహనదాసు : .. శిల్పాచారి

నారాయణరావు : .. శిల్పి

లక్ష్మయ్య, వెంకయ్య, నాగేశ్వరరావు : దళాధిపతులు

•

అంతఃపుర స్త్రీలు

కుమారి వసంత, కుమారి వసుంధర, అనసూయ, దమయంతి, కమల, సరోజ, కాంత, సరోజ, కృష్ణవేణి, లీల, సుందరి, రాజాయి, తిలకం, మీర, మాలతి తదితరులు

మీరందరూ తప్పక చూడవలసిన

వాహినీవారి

చిత్రము

పెద్దమనుషులు

నిత్య జీవిత సత్యాల నిరూపించే
నిరుపమాన సాంఘిక చిత్రము



నిర్మాత-దర్శకుడు
కె.వి.రెడ్డి
B.Sc. (Hons)

Ⓢ

PRINTED AT THE B. N. K. PRESS LTD., MADRAS - 26.